# అత్తగారి అసహనము

## అత్త:

అసలే గొప్పయింటి పిల్ల. ఆపైన చదువుకున్నది కూడా. మనకొద్దురా యీ సంబంధం అని వెయ్యివిధాల చెప్పా, విన్నాడు కాదు. వాడికేమి తల్లి ఎట్లాపోతేనేం పెండ్లాము షోకుగా సింగారించుకొని యాస్‌పీస్ మని యింగ్లీషు మాట్లాడితే చాలునని మురుసుకుపోయినాడు. ఈ పిల్లకు ఒక్కపని, చేతగాదు. ఎప్పేలు బియ్యేలు చదివిన ఆపెకు ఏమి పనిచేత నవుతుంది? గిన్నె తోమితే అంచుల క్రిందంతా మసే. చెంబులు తోమితే మరక లేపోవు. కంచాలు కడిగితే అంతా జిడ్డే. గుడ్డతడిపితే పోలే తడవవు. కూర తరగమంటే ఈ పనైనా చేయకుండా చెయ్యికోసుకొని కూర్చుంటుందేమో నని భయం. మడి మైల తెలియదు. అదేమంటే చెప్పిచేయించుకో మంటాడు.

ఎన్నని చెప్పిచేయించుకుంటారు; వాళ్లకు తెలియాలికాని. తానెంత కలెక్టరు కూతురైతే మాత్రం పనిచేయకుండా మాకెట్లా నాగుతుంది? తన పుట్టింట్లోలాగా నౌకర్లెట్లా వస్తారు? నేను మొదటనే చెప్పాను నీవు గొప్పచదువు చదివావని వాళ్లు ఆశపడి పిల్లనిస్తున్నారే కాని, వాళ్ళకు మనం ఆనంరా అని, కాని ఏంలాభం! మా వాజమ్మ వింటేగా! నేను ఆ పిల్లనే చేసుకుంటానని పట్టుపట్టి శిరించి చేసుకున్నాడు. ఇప్పుడేమున్నది? ఒక్కపని చేతగాదు. అన్నీ నేనే చేసుకోవాలె కోడలు వచ్చి నాకేం సుఖం? నే నెట్లాచస్తే వాడికేమి తాను వచ్చేటప్పటికల్లా తలదువ్వి జడవేసుకొని మడత నలగకుండా చీరగట్టుకొని పూసుకు పూసుకు తిరిగితే వాడికిచాలు. మామయ్యకూతుర్ని చేసుకోరా అంటే పల్లెటూరి పిల్ల నాకొద్దని చేసుకోకపోయినాడు. ఆ పిల్లైతే నే నెంత సుఖపడి ఉందును?

అసలు ఎంత గొప్పతినమున్నా, ఎంతమంది నౌకర్లున్నా తల్లైనది ఆడపిల్లకు పని నేర్పాలె. అందటికీ తినవలెనే కలెక్టరు చేసే మొగుళ్లే దొరుకుతారా? ఆవిడ తానొక్కపని ముట్టుకోదాయె కూతురికేమి నేర్పుతుంది? తెల్లవారిలేస్తే నడిమి గోలెంలో పోసినట్లు పొట్టలో కాఫీలు పోయడం రోసెలు యిద్దెన్ను పదేయడం నేర్పింది. ఈవిడకు కాఫీలు ఫలహారాలు అలవాటైతేమాత్రం ఇక్కడెవరిస్తారు? మావాడు ఆనర్సు చదువుతున్నా చద్ది అన్నం ఊరుగాయముక్క తప్ప వేడి అన్నమైనా పెట్టి యెరగను. ఈ కాఫీలు గీఫీలు మాయింట్లో ఎన్నడు లేనిది ఈవిడకోసం యిప్పుడు క్రొత్తగా ఏర్పాటు చేస్తామా ఏమిటి? కాఫీలు పెట్టుకున్న వాళ్ళ కొంపలు గుల్లైపోతున్నాయి మా కెందుకీ గొడవ.

కాఫీ త్రాగకపోతే తలనొప్పిట. తలనొప్పి! తలనొప్పివస్తే ఏమి? రెండురోజులు ఊరుకుంటే అదేపోతుంది. అదేమంటే వాళ్లమ్మ కాఫీ ఖర్చులకు నెలకు పదో యిరవయ్యో పంపుతుందిట. ఎవరికి కావాలె ఈవిడ రూపాయలు రూపాయల ముఖం ఈవిడే చూచిందా?

## కనుపర్తి వరలక్ష్మమ్మ

రోజూ వీణె వాయించుకోకపోతే మరచిపోతావు, రోజూ కాసేపు వాయించుకుంటూ ఉండమని తల్లి ఉత్తరం వ్రాసింది. ఇది సంసారి కొంపనుకున్నదో! సానికొంపనుకున్నదో! తన కొమార్తె యిక్కడ చిత్రంవచ్చినట్లు సంగీతాలు వాయిద్యాలు సాగిస్తే అత్తవారికేమిటి? పైగా వదినగారు అమ్మాయిని కొంత సంగీతం మరచిపోకుండా సాధకం చేసుకోమని చెప్పండని దానికి పని ఆట్టే చేతగాదు కొంత చెప్పి చేయించుకోండని నాకు వ్రాస్తుంది. తానేమో చదువులు సంగీతాలు నేర్పించి పనీపాట చేతగాని అష్టగాడిదలాగా తయారుచేసింది. నేనేమో చెప్పి చేయించుకోవాలెట! తాను కలెక్టరు పెళ్ళామైతే ఎవరికి గొప్ప? తన గొప్ప ఉంటే తనకే. ఈవిడ సలహాలు వినవలసిన పని నాకేమి? పాపం పనిచేయలేక కూతురు కష్టపడిపోతుందిట! ఏమి కష్టం? బజారు పప్పు, బజారు బియ్యం, కొళాయి నీళ్ళు, కొనుక్కున్న పాలు, అంత లాంతరు దీపాలైనా తుడవనక్కర్లేదు. చిటుక్కు నొక్కితే పట్టపగల్లాగా దీపాలు, దూదేమి అలసిపోతున్నది ఆవిడగారంత వలవలాడడానికి.

నాకెందుకూ, కొంత చెట్టుగాఉండకపోయినాడా వీడి గడ్డి వీడు తింటాడు. ఆ తల్లి చూడలే, కలెక్టరుచేసే ముండా కొడుకుని తానెంత చెప్పితే అంత చేసేవాడినిగా గాజులు తొడిగించి కూర్చొ పెట్టింది. ఆ తల్లికూతురు గాదూ యిది రేపు వీడి గతీ అంతే. ఆడదాన్ని అదుపులో ఉంచుకోలేని మగవాడు ఎందుకు కొకుండా పోతాడు. నా పని పాటల కేమిటి? ఆవిడ చేస్తే చేస్తుంది. లేకపోతే నేనే చేసుకుంటా. ముందు వీడి గతికి అఘోరిస్తున్నా.

అత్తయింటి కోడలుగదా, మాటిమాటికి తల్లికి ఉత్తరాలు వ్రాయడ మేమిటి? ఆ ఉత్తరాలు ఈ సన్న్యాసి నౌకరివాడిలాగా జేబులో పెట్టుకొనిపోయి పోస్టులో వేయడ మేమిటి? ఇక నేను ఉత్తరాలు వ్రాయవద్దంటె అదెట్లా వినిపించుకుంటుంది? ఒరే, ఏమిటిరా ఈ ఉత్తరాలు, కొంత నీవన్నా మందలించగూడదురా అని నేనంటే, 'ఆఁ ఆఁ వాళ్లమ్మకు ఉత్తరం వ్రాసుకుంటె ఏమిటో' అంటూ సణుగుతాడాయె. అయ్యో! ప్రక్కయింటివారి సువర్చలను మొగుడు బొంబాయి తీసుకపోయి ఒక్క సంవత్సరమైంది. దాని చేతిమీదుగా ఒక్క ఉత్తరం వ్రాయనిస్తే ఒట్టు. వాడెప్పుడైనా అంతా బాగానే ఉన్నామని ఒక ఉత్తరం వ్రాస్తే వ్రాస్తాడు. లేకపోతే లేదు.

అదేమంటె అత్తగారు కోడంత్రికం పెట్టిందంటారు గాని కోడలన్న తర్వాత కొంత భయభక్తులుగా వుంచవద్దూ. అంత స్వేచ్ఛ యిస్తే ఎట్లా? ఈ పప్పు దద్దమ్మ నోరు మూసుకు ఊరుకుంటే నే నూరుకున్నానూ? 'నీవు పుట్టింటికి ఉత్తరాలు వ్రాయడానికి వీలుగాద'ని కచ్చితంగా చెప్పివేశా. ఈవిడ కలెక్టరు కూతురైతే మాత్రం నన్నేమి చేస్తుంది? ఏమయినాసరే నా బొందిలో ప్రాణం ఉండగా నా కొడుకును తన తండ్రిలాగా పెండ్లాం చెప్పుచేతల్లో ఉండేవాడ్నిగా ఉండనివ్వను. నా మేనగోడల్ని కాదని గొప్ప యింటి పిల్లను చేసుకున్నాడుగా, దానికంటె ఈ

(30-వ పేజీ చూడండి)

# ★ అత్తగారి అసహాసము ★

పెళ్లాంవల్ల ఏమి సుఖపడతాడో చూస్తాను. నాను మాత్రం నా మాట వినకపోతే కడుపులో మండదూ.

**కోడలు ;**

నా బ్రతుకు రోజురోజుకూ దుర్భరమౌతున్నది. క్షుద్బాధ భరించవచ్చు, తిట్ల బాధ భరించవచ్చు. దెబ్బలబాధ భరించవచ్చు. శారీరకమైన మరే బాధనైనా భరించవచ్చును గాని ఈ మాటల బాధ భరించడానికి శక్యంకావడంలేదు. ఆ కోడలు మనుమరాలేగాని, మేనగోడలేగాని, పరాయిపిల్లేగాని కోడలు అనగానే యింతగా హింసించాలె కాబోలు! కొంతప్రేమ రవ్వంత గౌరవము చూపడానికి అత్తల శాస్త్రం ఒప్పుకోదు కాబోలు? మా స్నేహితురాలు సుశీలను మేనత్త కొడుక్కిచ్చారు. ఏమయితేనేం అన్న కూతురైన్న ఆ రక్తం బాంధవ్యం ఏమయిందో, మూడుమాట్లు వడకట్టిన పొడితో డికాక్షన్ చేసి అత్తగారు కాఫీ యిస్తుందిట. మధ్యాహ్నం అన్నం రాత్రికి, రాత్రి అన్నం ప్రొద్దుటికి పెట్టుతుందిట. ఏ టిఫిన్ చేసినా తమమటుకేట. కోడలికి రవ్వంత రాల్చదట. సిగ్గువిడిచి మొగుడికి చెప్పుకుంటే, 'తెగ బలిసిపోతున్నావు ఈ తిండి చాల్లే' అంటాడుట. అటువంటి ఆదరంగల అత్త; అటువంటి ప్రేమగల పెనిమిటి, పాపం సుశీల కులాసాగా ఉండమంటే ఏమి ఉంటుంది. మనిషి గుర్తుపట్టలేకుండా మారిపోయింది. కన్ను తెరిస్తే కడవెడు కన్నీరు కారుస్తుంది. మా మేనమేమకూతురు రాజ్యం అత్తగారు వాళ్ళ అమ్మమ్మే, ఆడపిల్లను కన్నావని కాల్చుకుతింటుందిట, ఆవిడకేమైనా వివేకం ఉన్నది! స్త్రీల మనస్సు మృదువంటారు ఈ అత్తల హృదయం యింత కఠినమేమో. వీరు స్త్రీలు కారా? మా సుశీల అత్తగారు మూడోరకం నాలుగోరకం కాఫీయైనా యిస్తున్నది. మా అత్తగారు అదీ లేదు. అబ్బా! ఈ తలనొప్పి ప్రొద్దుకూకులూ ప్రాణం తీసేస్తున్నది. ఏమీ తోచనియ్యదు. ఏపనీ చేయనియ్యదు. కాళ్ళు గుడ్డపేలికల్లాగా వేళ్ళాడిపోతుంటాయి. కళ్ళు గూరుకుపోతున్నాయి ... కాఫీ ... కాటు ... ఎంత వేధిస్తున్నది! ఎటువంటి ... ఇటువంటి నిషాపానీయాన్ని అత్తవారింటికి పోయే బాలికలకు అలవాటుచేయడం తల్లుల తప్పే! ఆయన చెప్పొ చెప్పకో ఎట్లాగో కాఫీ హోటల్లో ఏపూటా కాఫీ త్రాగుతూనే ఉన్నారట ఆ డబ్బు పెత్తే ఇంట్లో ఉభయులం త్రాగుదుముగదా అమ్మా! మా అత్తగారు ఒప్పుకుంటారా! కాఫీ కప్పు ఆమె పెట్టకపోతే మానె మా అమ్మ కాఫీ పొడి పంచదార అన్నీ పంపిస్తానన్నది పాలకుగూడా డబ్బు యిస్తానన్నది. మా అత్తగారు ఒప్పుకుంటేగదా మొన్న మా అత్తగారు సముద్రస్నానం వెళ్లింగామాచి ఒక్క కప్పు కాఫీ తెచ్చియిచ్చారు. ఆ రోజంతా ఎంత హుషారు ఉన్నది! ఏనుగంత బలం వచ్చినట్లై యింట్లో పనులన్నీ చకాచకీ చేశాను. ఇందుకే యిది యుత్తుపానీయాల క్రిందికి వచ్చింది.

నాకు పని చేతగాదని పొద్దస్తమానం సాధిస్తారు అత్తగారు. నిజమే! నాకేమి చేతనవుతుంది? ప్రొద్దున్నే నిద్రలేవడం, ముఖం కడుక్కోవడం, కాఫీ త్రాగడం, చదువుకోవడం, సంగీతం నేర్చుకోవడం, తల దువ్వుకోవడం, జడవేసుకోవడం, స్నానంచేయడం, మంచి దుస్తులు వేసుకోవడం, వేడి వేడి అన్నం నేపుకు కూరలు, మీగడ పెరుగులు ఆరగించడం, కారు ఎక్కడం, స్కూలుకు పోవడం. అక్కడ ఉన్నన్నాళ్లు ఇల్లా గడిచిందాయెను. నేను పని నేర్చిందెక్కడ? అప్పటికీ యీ పెండ్లే అయి ఉన్నట్లయితే సంగీతంలో ఫస్టుప్రైజు తెచ్చుకొనేదాన్నే నా! ఆ వీణతెచ్చి అక్కడ పడవేశారు నన్నుమాటే గాని దానిని చేతితో తాకడానికి లేదు. పాపం వారికి నేను వీణ వాయిస్తే వినవలెనని ఉంటుంది. కాని పాడమనడానికి ధైర్యమేదీ? 'ఈ చిన్న యింట్లో ఒక మంచంపెట్టున ఈ వీణపెట్టె ఒకటీ' అని అత్తగారు ఒకటే అసహ్యించుకుంటూ ఉంటారాయెను. ఇంక నన్నేమి వాయించుకోనిస్తారు. నిజంగా యిక్కడ యీ వీణ నాకెందుకు? తీగలన్నీ త్రుప్పుపట్టి పాడైపోతున్నాయి. అటువేసి యిటువేసి మూడు వందలరూపాయల వీణ పాడైపోతున్నది. అమ్మవద్దకు పంపివేస్తాను. అక్కడైనా ఉపయోగిస్తూ ఉంటుంది. చక్కని పూలతీగచేతెస్తారనుకోండి దానికి మంచి అల్లులేకపోయినా, చక్కని ఆవరణలేకపోయినా, మంచిపోషణ లేకపోయినా ఆ లతాద్రుమం ఏమి పెరుగుతుంది? ఏమిపూలు పూస్తుంది? ఏమి ఆనందం యిస్తుంది? ఆడపిల్లల విజ్ఞానం, వివేకం, వికాసం వాళ్లమీద ఆధారపడలేదు. వాళ్ల భర్తలమీద ఆధారపడిఉన్నది. భర్తృగృహ వైఖరినిబట్టే వారి వైఖరి ఉంటుంది

అత్తగారు పనిచేతగాదనో ఆచారం తెలియదనో సీమ దొరసాననో! మహారాణి అనో! ఇంకా ఏవేవో వ్యంగ్యాలూ నిందలూ ప్రొద్దున లేచింది మొదలు అంటూనే ఉంటారు. దానికేమిగాని నన్ను కనిపెంచిన తల్లిదండ్రులను, ప్రేమాస్పదులైన నా తలిదండ్రులను, నాకోసం తమ విలువైన ధనమును కొల్లబెట్టుకున్న తలిదండ్రులను, అహర్నిశలు ఏవో కాని మాటలంటూఉంటే వినడం నన్నన్న దానికంటె మరీ హృదయవిదారకంగా ఉన్నది. మా తలిదండ్రులు వీరికిచేసిన అపకారమేమిటి? కోరిన ధనమిచ్చి లాంఛనాలిచ్చి పిల్లనిచ్చి పెండ్లిచేశారు. ఈ నేరానికి వాళ్లను ఎల్లప్పుడూ ఎందుకు నిందించాలె? వాళ్ళు ఏమి చేసినా, వీళ్లకు ఆక్షేపణీయమే. అదేమి కర్మమో! మా నాన్న, అమ్మ, చాలా అన్యోన్యంగా ఉంటారుట! ప్రక్కన భార్య లేంది మా నాన్న కారెక్కరట! ఏ మీటింగుకు పోయినా ఏ షికారుకుపోయినా ఏ క్యాంపుకుపోయినా భార్య వెంబడి ఉండవలసిందేనట; ఒక్క ఆఫీసుకు మాత్రం ఎట్లాగో ప్రాణం బిగపట్టుకొని భార్య వెంటలేకుండా వెళ్లివస్తారట. మా నాయన ఒట్టి చేతగాని దద్దమ్మట. భార్యకు దాసట. నెలకు ఆరు వందలు సంపాదించుకువచ్చి ఆమె దోసిట్లో పోసి ఆమె చెప్పుచేతల్లో ఉంటాడట. ఒకటేమిటి వీరికి పిల్లనిచ్చినందుకు మా తలిదండ్రులు వీరికంటికి చులకనైపోయినారు.





తెనుగుతల్లులకు, నైజాముకు ఏజంట్లు:
శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు
బెజవాడ, సికింద్రాబాదు.

వస్తుతః మా నాన్నగారెంతో మంచి వారు. సమర్థులు, న్యాయ తత్పరులు. ఎంతెంత అధికారులు ఆయన నెంతో గౌరవిస్తారు. అటువంటి మా నాన్నగారు మా అత్తగారికి ఒట్టి అప్రయోజకుడుగా కనిపిస్తున్నారు! మా అమ్మ యెంతో మంచిది. ఎంతో చదువుకున్నది. మా అమ్మ మా నాన్నగారియందు చూపే భక్తిశ్రద్ధలవల్లనే మా నాన్నగారామె నెంతో గౌరవంగా ప్రేమగా చూస్తారు. అకల్మషమైన అమూల్యమైన అమృతతుల్యమైన మనసు కలిసిన దాంపత్యం వారిది. అనుక్షణం ఒకరి నొకరు ద్వేషించుకుంటూ, ఒకరిమాట ఒకరు కాదనుకుంటూ ఒకరి నొకరు అనుమానించుకుంటూ ఉంటే అది భర్తృత్వాధికారం చెలాయించడం కాబోలు. బహుశా మామగారు బ్రతికిఉన్న రోజుల్లో మా అత్తగారి కాపురం అట్లాగే ఉండిఉండాలె! అందువల్లనే పరస్పరానురాగంగల మా తలితండ్రుల దాంపత్య జీవితం ఆమెకు అసహ్యంగా ఉన్నది. మనుష్యులెప్పుడూ తమరిని మించి ఊహించలేరు. తమకున్న అవగుణాలు యితరులకూ ఉన్న వనుకుంటారు. తమరిని మించిన మంచితనం యితరుల కున్న దన్న విషయం మానవులు సహించరు. కనుకనే 'తా నెంతో జగమంత' అన్న సామెత వచ్చింది.

అయ్యో! యిన్ని వేలు పోసి కాఫీనీళ్లకు నోచుకోని సంబంధం తెచ్చారుగదా మా నాన్నగారు! అయ్యో ఎంత తెలివితక్కువగా నాన్నగారి నంటున్నాను. పైపైన చూస్తారే గాని అంతరంగిక పరిస్థితు లెవరికి తెలుస్తాయి. ఒక్కగా నొక్క కొమారుడు. ఎమ్ ఎస్ సి ఫస్టున ప్యాసైనాడు. పదెకరాల పల్లపుభూమి ఉన్నది. వారి ఊరిలో మేడ ఉన్నది. పిల్లవాడు బుద్ధిమంతుడు. నాన్నగారు చూచిన సంబంధంలో లోటేముంది? లోకదృష్టిలో నాన్నగారు తమ పితృధర్మం చక్కగా నిర్వర్తించారు. నవనవలాడే ఎలప్రాయపు కన్నెల సర్వశక్తులు నులిమివేసే కోడంట్రికపు బాధకు యెఱజేయబడకుండా చేయడం వారి కెట్లా సాధ్యమవుతుంది?

నా కట్టు, నా బొట్టు, నాజుట్టు, నా సంగీతం, నా చదువు అన్నీ మా అత్తగారికి వగలే. నాలో ఒక్క మంచితనం ఆమెకు కన్పించడంలేదు. కోడళ్ళ మంచితనం ఒప్పుకోడానికి అత్తల ధర్మశాస్త్రం అంగీకరించదేమో! కోడళ్లంతా నేరజాతికి చెందినవారూ అత్తలు అధికారజాతికి చెందినవారూ కాబోలు.

మా అత్తగారు నన్ను కాస్తంత ఆదరంగా చూస్తే నేనెంత ఉల్లాసంతో, భక్తితో శ్రద్ధతో ఆమెను సేవిస్తూఉందును? నేనెంతచేసినా యిప్పుడు ఆమెయందు భయం తప్పితే భక్తికి అవకాశం లేకుండా పోతున్నది. అయినప్పటికీ మా అత్తగారికి నేనేమీ తక్కువచేయడంలేదు. నాచేతనైనంతవరకు అన్నిపనులు అడగకుండానే చేస్తున్నాను. ఓ! నేనిక్కడకు వచ్చిన మూడునెలల్లో ఎన్నిపనులు నేర్చుకున్నాను. నేను వచ్చిన మర్నాడే పనిమనిషితో పేచీ వచ్చి అది వెళ్ళిపోయింది. నా పనితనం చూస్తే మా అమ్మవాళ్ళు ఆశ్చర్యపోతారు. కాని 'మాకోడలు అన్నిపనులూ నేర్చుకున్నది చక్కగా చేస్తున్నది.' అని మా అత్తగారివల్ల సర్టిఫికెట్టు పొందినప్పుడుగదా నా మనస్సు ఆనందం చెందేది? అట్టిది ఏనాటికైనా పొందకలుగుతానా!

**కొడుకు :**

జానకి కష్టం నానాటికీ చూడలేకుండా పోతున్నాను. మా నాయనగారు పోయేనాటప్పటికి నే నైదేళ్ల కుర్రవాడిని. మా అక్కకు యేడేళ్ళు. మా అమ్మ నన్నెంతో ప్రేమతో వాత్సల్యంతో జాగ్రత్తగా పెంచి విద్యాబుద్ధులలో యింతవాడిని చేసింది. మా అమ్మలో యింత మొఱటు కఱకుదనమూ కాఠిన్యము ఉన్నదని నే నెప్పుడూ అనుకోలేదు. నా కపరిచితమైన యీ దుర్భావం కోడలురాగానే బయల్పడ్డం ఆశ్చర్యంగాఉన్నది. ఇది కొత్తగా పుట్టినదా? లేక వెనుకనె గర్భితమైఉండి నేడు బయటికి వచ్చినదా! ఇది పరంపరాగతమైన ఆచార స్వరూపం కాబోలు! ఇంతకాలం నుండి నన్నెంతో ఆప్యాయంగా పెంచిన నా తల్లి సర్వదా నా ఆనందం నా సౌఖ్యం, నా అభీష్టం తీర్చవలెననే నా తల్లి, నా




# ★ అత్తగారి అసహనము ★

భార్యను తాను ఎల్లప్పుడు కష్టపెట్టుతూ ఉంటే నా కేమాత్రం సంతోషంగా ఉండదని ఎట్లా తెలుసుకోలేకపోతున్నాడో! మా అక్కయ్య మా బావ సరసన ల్లా పాడుతూ ఉంటే చూచి మురుసుకుపోయే నా తల్లికి కొడుకూ కోడలూ గూడా అట్లానే ఉంటే చూచి సంతోషించవలెనని తెలుసుకో కాలం ఎందుకు లేదో! కోడలు చదువుకోటం యిష్టంలేదా అంటే - తన మేనగోడలిని చేసుకుంటానంటే 'నీవు చదువు, సంగీతం ఏదికానాలెనంటే అదినొప్పుస్తారా' నితానే చెప్పింది గదా! ఇప్పుడు జానకి చదువు సంగీతం తన కెందుకు అహితంగా తోచాలి తన కిష్టంలేని పిల్లను చేసుకున్నాననే ఈర్ష్యచేతనే గదా. అయినా ఈ అపరాధం నాదికాని జానకి దెట్లా అవుతుంది?

మా మామగారు యీమెకు చేసిన అపకారమేమిటట! తాను కోరినంత కట్నము, లాంఛనాలు అన్నీ యిచ్చారుగదా తీరా పెండ్లికి తరలివచ్చిన తర్వాత పందిరిలో కూర్చుండి మరొక వెయ్యి రూపాయలిస్తేనేగాని పెండ్లికిరానని పేచీపెట్టమంటే విద్యావివేకం కలవాడనై యుండీ, ఇంకా ఒకటి రెండు గంటల్లో పెండ్లికాబోతుండగా డబ్బు యివ్వమని ఇంకా పేచీపెట్టడం బుద్ధిహీనమైన అసభ్యకృత్యమని తెలిసిఉండి నేను తనమాట త్రోసివేయలేక ఇంకా వెయ్యిరూపాయలిస్తేగాని పెండ్లికిరానని పేచీపెడ్తే, మా మామగారు అవును కాదనకుండా ఆ వెయ్యి రూపాయలు తెచ్చి దోసిట్లో పోశారు గదా! అటువంటి పెద్ద మనిషిని మా అమ్మ అనుక్షణము తూలనాడుతూ ఉండడం ఏమి ధర్మం? వాళ్ళు మనకు పిల్లనిచ్చినంత మాత్రాన మర్యాదా మట్టూ లేకుండా అనడం ఏమి సబబు? మా అత్తగారు కూడా ఎంతో మంచిది. కాని మా అమ్మ ఆమెను అనేమాటలకు అంతే లేదు. పాపము తన తలిదండ్రులను ప్రొద్దున లేచినది మొదలు అకారణంగా తిట్టుతూ ఉంటే జానకి హృదయం ఎట్లా ఉంటుంది? జానకి నానాటికీ చిక్కి శల్యమైపోతున్నది. ఆ ముఖంలో వెనకటి తేజస్సు లేదు, ఉల్లాసం లేదు, చిఱునవ్వు లేదు. కొన్నాళ్ళు యిట్లాగే ఉంటే ఆమె ఆరోగ్యమే చెడి పోయేటట్లున్నది. వంట పాత్రలు చెంబులు తోమి తోమి ఆమె చేతులు కందిపోతున్నాయి. అక్కడికీ ధైర్యంచేసి 'అమ్మ పనిమనిషిని విచారించక పోయినావా?' అన్నాను-'ఏం పెండ్లాం కష్టపడిపోతున్నదనా, కష్టపడుతున్నదంటె చేయనియ్యబోకు, నేనే చేసుకుంటా'నన్నది. ఏమి చెప్పను ఆమెకు! ముఖం వాచిపోయ్యేటట్టు జానకి యేడుస్తూ ఉంటే చూడలేకుండా ఉన్నాను. అమ్మకు చెప్పలేకపోతున్నాను.


కొద్దిరోజుల్లో మామగారు వచ్చి జానకిని తీసుకవెళ్తామని వ్రాశారు. జానకిని పంపిస్తే బాగా ఉండును. కాని మా అమ్మ ఒప్పుకుంటుందా?

**అత్త:**

తల్లి దయ్యం, పిల్లలు చేగు, పెండ్లాం బెల్లం. అన్న సామెత అబద్ధం కాదు. శ్రీనివాసుడికి నానాటికి నేనంటే యిష్టం తప్పిపోతున్నది. ఎందుకో చికాకుపడతాడు, ముఖం మాడ్చుకుంటాడు. పలకరిస్తే పలకడు. పెళ్ళాం వచ్చింది మొదలు యిట్లా మారిపోయినాడు. వేరే ఉందామనే అంటున్నదో, నన్ను వెళ్ళగొట్టమనే అంటున్నదో ఏమిటో, ఏమి ఎక్కులు పెట్టుతున్నదో తెలియదు. చెప్పంగా చెప్పంగా మాను, వేయంగా వేయంగా రాయి తిగలకపోదు. ఆ తల్లి వట్టి పాపిష్టిది. ఈ కూతురికి ఏమి చెప్పి పంపిందో, ఆ మాటలన్నీ వీడి తలకెక్కించి నా బిడ్డను నాకు కాకుండా చేస్తున్నది ఇటువంటివాళ్లు మందులుమాకులు పెట్టడానికి గూడా వెఱువరు. పిల్లవాడు మునుపటిలాగా లేడు. ఏదో మనోవ్యాధితో చిక్కిపోతున్నాడు. ఏమిటిరా అంటే చెప్పడు. ఈ సంబంధం వద్దంటే విన్నాడు గాదు. అయిదేళ్ళ బిడ్డను అష్టకష్టాలు పడి పెంచుకున్నాను. ఒక్కమాటయినా నా మాట కాదని యెఱుగడు. అటువంటివాడు యిట్లా మారిపోయినాడు ఎవడైనా పెళ్లాం వచ్చిందాకానే మనవాడు. తర్వాత దాని వాడే.

రెండు రోజుల్లో వాళ్ల మామగారు వస్తారట జానకిని పంపవలెనట. తీరా వచ్చి మూడు నెలలు కాలేదు. అప్పుడే పుట్టింటికి పంపడ మేమిటో! ఇంకా అత్తగారిని ఎదిరించమనీ, మొగుణ్ణి లోకువ చేసుకోమనీ చెప్పడం పూర్తి కాలేదు కాబోలు; ఈమాటు వెళ్లితే ఆ కొఱవ కాస్తా పూర్తి చేసిపంపుతుంది తల్లి. మాటిమాటికి పుట్టిళ్లకు పంపుతుంటే ఆ పిల్లలు అత్తవారి యిళ్లలో ఒద్దికగా ఏమి ఉండి ఏడుస్తారు. అందులో


FPY 29-TEL




ఆదగ్గును అణచండి
ఆ గొంతు
పుండును
ఉపశమింప
జేసి
మాన్పండి

పెప్స్ టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధోపశమన, నివారక సారములు కలవి మీరు పెప్స్‌ను చప్పరించునపుడు ఈ సారములు ఆవిరి అయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి ఇలా అవి సరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి అందుకే పెప్స్ అంత శక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి పెప్స్ దగ్గులను అణచివేస్తాయి, గొంతుపుండు బాధను ఉపశమింపజేస్తాయి, మీ శ్వాసకోశాలను రక్షిస్తాయి. కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇవ్ఫుయేంజా. బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి

పెప్స్
సేవించండి.

PEPS




జగద్విఖ్యాతి గాంచిన
గొంతు, రొమ్ము టేబ్లెట్లు.
మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

మద్రాసు సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, పార్కు టౌన్, మద్రాసు 3.


మా వియ్యపురాలివంటి మనిషి భూలో కంలో పుట్టదు. అప్పుడే కూతుర్ని తీసుక రమ్మని మొగుణ్ణి తిరుగుతున్నది. ఆ మొగుడో చవట. పెళ్లాం ఎంత చెప్పితే అంత. సంక్రాంతి పండుగట. బొమ్మల నోముట పండుగలూ నోములూ ఎక్కడ లేవు. ఈ భాగ్యానికి అక్కడికి పంపడ మెందుకు?

ఏమిటో ఎంత మాగి ముశానమ్మలాగా మాట్లాడకుండా ఉన్నా అన్ని పనులు చేస్తున్నది. చేతికి కొంత ఆసరాగా ఉంటున్నది. ఈ చలికాలంలో ఆట్టే కష్టం లేకుండా


# వాటర్ బరీస్ కాంపౌండ్

## మీకుడు ఉత్సాహమునిచ్చును... త్వరితముగా!



బాగా ఆడిన టెనిస్ కంటే రోజు వారి పనులకు ఎక్కువ శక్తి కావలసి యుంటుంది. అందుకే ప్రతి స్త్రీకి ప్రతిదినము ఆహారమునకుతోడు వాటర్ బరీస్ కాంపౌండ్ పోషణ గూడ అవుసరము. ఇది దినచర్యలకు కావలసిన ఉత్సాహము నిచ్చును.

ప్రతి దినము వాడినచో, ఇంపితముగానుండు వాటర్ బరీస్ కాంపౌండ్ ఆరోగ్యమునిచ్చు టానిక్ అని రుజువు చేయబడినది. మీ శరీరమంతటికి ఇది శక్తిని అధికముగా చేకూర్చును. అంతేగాక అలసి పోవుట, దగ్గు పడిసెము వీటిని రానీయదు. ప్రసవించిన స్త్రీలకు, జబ్బుపడి కోలుకొనుచున్న యువతులకు వాటర్ బరీస్ కాంపౌండ్ పూర్తి ఆరోగ్యమును చేకూర్చును.

వాటర్ బరీస్ కాంపౌండును వాడి నూతనోత్సాహమును బడయుడు...మీ కుటుంబమునకంతటికి ఆరోగ్యమును ప్రసాదించు టానిక్ అని రుజువు చేయబడినది.




ఉత్సాహముగా వుండుటకు, మీకు ఆరోగ్యమునిచ్చు

# వాటర్ బరీస్ కాంపౌండును

సేవింపుడు

# ★ అత్తగారి అసహానము ★

కాస్తంత ఎండ పొడవచ్చిన తర్వాత లేచి స్నానంచేసి వంట చేస్తున్నాను. ఈ పిల్ల వెళ్లిపోతే తెల్లవారకమునుపే లేచి పనులన్నీ చేసుకొని పది గంటలకల్లా ఆయనగారికి వంటచేసిపెట్టాలె. చిన్న పనీ పెద్దపనీ చేసుకొనేటప్పటికి తలప్రాణం తోకకు వస్తుంది. పంపవద్దని వెయ్యివిధాల చెప్తాను. ఏమి వింటాడో. ఆ మామగారివద్ద నోరు మెదల్ప లేను. అమ్మో ఆ పెళ్ళినాడు ఆ వెయ్యి రూపాయ లడగరా అంటె ఆ విడిదిలో నన్నెంత వేధించాడు! ఆఖరికి నేను పెళ్లికి ఉండకుండా లేచిపోతానంటే పట్టుబలవంతాన అడిగాడు. అవును అవసరంలో అడగకపోతే తర్వాత ఎవరిస్తారు? వాళ్లు మనకు కట్నం యిచ్చి కొంప గోడి అమ్ముకుంటున్నారంటాడు, మనం కొంప గోడీ అమ్ముకొని చదువుకో లేదూ, రేపు వారుమాత్రం తమ కొడుక్కు కట్నం తీసుకోరా? ఈ రోజుల్లో కట్నాలు తీసుకోనివాళ్లెవరు?

ఏమిటో జానకిని వాళ్ల నాన్న తీసుకపోవడానికి వస్తాడన్నప్పటినుంచీ మనస్సు యిదిగా ఉన్నది. ఏమవుతుందో!

**కోడలు :**

చేసే జపతపాలు చేస్తూనేఉంటారు; వ్రాసే రామకోటి వ్రాస్తూనేఉంటారు; సలిపే వేదాంత విచారణ సలుపుతూ ఉంటారు; చదివే భాగవతగ్రంథాలు చదువుతునే ఉంటారు; చెప్పే ధర్మపన్నాలు చెప్పుతునేఉంటారు; వినే పురాణాలు వింటూనే ఉంటారు; జరిపే నామసప్తాహాలు జరుపుతునే ఉంటారు కాని ఒక్కటీ గూడా మా అత్తగారికి అంటకపోవడం ఆశ్చర్యం గలిగిస్తుంది. ఆఖరికి ఒక పెద్ద మనిషితో ఎట్లా మాటాడాలో ఆమెకు తెలియదనుకుంటాను. మా నాన్న వచ్చి రావడంతోనే 'కూతుర్ని కాపురానికి పంపి మూడునెలలు కాలేదు. అప్పుడే తీసుకపోవడానికి తయారైనావు! కూతురు అల్లుడు సుఖంగా కాపురం చేస్తుంటే చూడలేరా ఏమిటా'ని తఫీమని ముఖాన అడిగివేశారు.

మా నాన్నగారి కదేమి శాంతమో! రవ్వంత కోపం రాలేదు రవ్వంత ముఖం చిన్నబోలేదు. చిఱునవ్వు నవ్వుతూ "మొదటిసారి పంపడం కాదండీ అక్కగారూ, ఒక్కమాటు తీకపోయి మళ్ళీ పంపితే యిక మీ యింట్లోనే ఉంటుంది. దసరా దీపావళీలు మీ యింట్లోనే వెళ్ళిపోయె. వచ్చేది సంక్రాంతి ఆడపిల్లలకు సరదా అయిన పండుగ. బొమ్మలు పెట్టుకొని నోములు నోచుకొని ఉల్లాసంగాఉండే రోజులు అందుకని అమ్మాయిని తీసుకపోదామని వచ్చాను పెద్దవారు మీకుమాత్రం తెలియని దేమున్నద"న్నారు నాన్నగారు. "అవునండీ! వస్తారు మీకేం పిల్లను అత్తగారింటికి పంపింది మొదలు మళ్ళీ ఎప్పుడెప్పుడు తీసుకపోదామన్నమాటే. మా మంచిచెడ్డలు మీ కెందుకు? అనేమంటే పంపమంటే పంపలేదని నలుగురుచేత మమ్మనిపించవచ్చు అంతేగా మీరు కోరేది" అంటూ సాధింపుగా ఎన్నోమాటలన్నారు అత్తగారు. మా నాన్న అంత మంచిచెడ్డ తెలియనివారా!

డివిజనల్ మేజస్ట్రేటు చేస్తూ నిత్యము అనేకమంది నేరస్థులను విచారించే ఉన్నతోద్యోగి మా నాన్నగారు, అటువంటి నాన్నగారు మా అత్తగారివద్ద ఒక నేరస్థుడు మాదిరై ఆమె వేసే సవాళ్లకు నెమ్మది నెమ్మదిగా జవాబిస్తూఉంటే కడుపుతీపి ఎంత ఘనమైనదో అనిపించింది. నా నిమిత్తమేగా మా నాన్నగారు ఆమెచేత అన్నిమాటలు పడటం. లేకపోతే ఆమెవరు? ఆయనెవరు?

తమ తల్లి మామగారితో ఆ విధంగా మర్యాదలేకుండా మాట్లాడుతుంటె కొమారుడికి ఎంతో కష్టంగా ఉన్నది. అయినా ఏమిచేస్తారు? మామగారిముందర 'ఏమిటమ్మా ఆమాటలం'టే ఆమె మరింత రెచ్చిపోయి మామగార్ని తన్నుగూడా నాలుగు దులుపు

## తొమ్మిది గంటలకి.

పొడవైన జుట్టు, మాసిపోయిన గడ్డంతో ఒకవ్యక్తి నడుస్తున్నాడు. ఒక కుర్రాడు అతని దగ్గరకొచ్చి "టైమెంత యిందండీ" అని అడిగాడు. ఆవ్యక్తి, రిష్టువాచి చూసి "పది నిమిషాలు తక్కువ తొమ్మిది" అన్నాడు. "అయితే తొమ్మిది గంటలకి క్షవరం చేయించుకో" అంటూ పారిపోయాడు. అతనికి చాలా కోపం వచ్చింది. ఆ కుర్రాణ్ణి పట్టుకోడానికి తనూ పరుగెత్తాడు. మలుపు తిరిగేటప్పటికి పోలీసుఎదురై పరుగెడుతున్న అతన్ని పట్టుకొని ఆపాడు. "ఏం అంత అర్జెంటు వ్యవహారం? మెయిన్ రోడ్డు మీద అడ్డంగా పరుగెడుతున్నావ్?" అనడిగాడు అతడు రొప్పుతూ జరిగిందంతా చెప్పాడు. పోలీసు తన రిష్టువాచీ చూసి అన్నాడు. "అదేనా. ఇంకా ఎనిమిదినిమిషా లుందిగా. మంగలిషాపుకి అంత పరుగెట్టుకువెళితేగాని చేరుకోలేవా తొమ్మిది గంటలకి?"

ఎ. పి. రంగారావు.




కారు. పైగా మామ అల్లుడు ఏకమై తన్నేమో చేశారని ఏడ్పుగూడా సాగిస్తారు. అందువల్ల ఏమీ మాట్లాడకుండా ఊరుకున్నారు. మా నాన్నగారే 'అక్కగారు! అమ్మాయివచ్చి మూడునెలలైంది. పండుగ ఎన్నాళ్ళో లేదు. పండుగ వెళ్ళగానే పంపుతాన'ని నయంగా వినయంగా ప్రాధేయ పూర్వకంగా బ్రతిమలాడారు. ఆఖరికి 'నాదేమున్నది నాయనా! అల్లుడి యిష్టం మామయిష్టం' అన్నారు అత్తగారు. "ఏమోయి శ్రీనివాసరావు అమ్మాయిని పంపే మాటేమిట'న్నారు. నాన్నగారు. వారికి తల్లివద్ద తగని భయం. మామగారివద్ద తగని మొగమోటం. ఏమంటారు? అవునూ కాదూ అనలేదు. నా భర్తగూడా తల్లి వంటివారైతే నా జీవిత మిప్పటికి సమాప్తమయ్యేదే! అత్తా మొగుడూ ఏకమై నానా బాధలు పెడితే మా బాబాయి కూతురేమి చేసింది? బావిలో దూకి ఊరుకున్నది. అంతటితో దాని కష్టాలు తీరాయి. అబ్బబ్బా! అన్నం నీళ్ళు పెట్టక పుట్టింటికి పంపక 'మీ నాన్నను నెలకు వందరూపాయలు పంపమని వ్రాస్తావాలేదా' అని కొట్టి తిట్టి చెండుకుతిన్నారు. ఈ బాధలు పడలేక చచ్చిపోయింది. ఈ పాపిష్టి సంఘంలో ఎటువంటివాడికీ పిల్లనిచ్చేవాళ్లు సిద్ధంగా ఉంటారు. నెల తిరక్కుండా పెండ్లి చేసుకున్నాడు అతను. అది వచ్చే రావడంతోటి మగణ్ణి వశంచేసుకొని అత్తగారికి ఉద్వాసనం చెప్పింది. ఇతను చదువుకొని అనాగరకుడా అంటే ఎం. బి. బి. యస్ ప్యాసైన డాక్టరు. అసురు లెక్కడున్నారు? ఎవరికి దయా దాక్షిణ్యాది మానవలక్షణా లుండవో వారే అసురులు. తల్లిగారి మాటలు విని నన్ను కష్టపెట్టకుండా నా భర్త దైవసముడై యుండటం నా భాగ్యం.

కొడుకు ;

మా అమ్మ జానకిని పుట్టింటికి పంపవద్దని శతవిధాల చెప్పింది. మాటి మాటికి 'పుట్టింటికి పంపితే తల్లిమాట విని చెడిపోతుం ద'న్నది. ఇక నీ యింటికి రాదన్నది. కాపురం చేయదన్నది. కాని మా అత్తగారు మా అమ్మ చెప్పినట్టుగా దుర్మార్గురాలు కాదని నాకు తెలుసును. ఆమె కొంచెం సోషల్‌గా ఉంటుంది. లేడీసు క్లబ్బులకు వెళ్తుంది, మహిళాసంస్థలలో పనిచేస్తుంది. స్త్రీలకేసహాయం కావాలెనన్నా చేస్తుంది. అవన్నీ మామగారి యిష్టప్రకారమే ఆమె చేస్తున్నారు. ఆమెకు యింగ్లీషు, తెలుగు బాగా వచ్చును. సంగీతం వచ్చును. మంచి ప్రపంచజ్ఞానముగల మనిషి. ఆమె ఆడపిల్లలను మగపిల్లలను గూడా మంచి కట్టుబాటులో పెంచారు. ఆమెలో ఏమిదోషం కనిపెట్టి మా అమ్మ ద్వేషిస్తున్నదో నాకు తెలియదు. తన్ను గాని నన్ను గాని ఆమె ఎప్పుడు అమర్యాదగా చూడలేదు. స్త్రీలు సంఘాలు అని తిరిగేవాళ్లు ఆమెకు మర్యాదస్తులుగా అనుకోదు కాబోలు. వాళ్లు తమ పిల్లను మన కిచ్చినంతమాత్రమున వాళ్లనంత అవమానంగా చూడటం ఎందుకో నాకు అర్థం కాలేదు. ఏమయినాసరె మా మామగారు వచ్చి అడిగిన కారణంవల్లనైతే నేమి, జానకి దేహస్థితి, మనోస్థితి చూచి అయితే నేమి, జానకిని పుట్టింటికి పంపాను. మా అమ్మ మాటను తిరస్కరించడానికి ఇదే మొదటిసారి. మనసులో బాధపడుతునే ఈ పని చేశాను. కాని తప్పని సరైంది.

మా అమ్మకు బొత్తిగా మెలకువ తెలియదు. కోడలు రాగానే పనిమనిషితో పేచీ పెట్టుకొని వెళ్ళగొట్టింది. మరొక మనిషిని కుదర్చమంటే చెరొక పని చేసుకుంటాం పొమ్మన్నది. ప్రొద్దున్నే ఈ చలిలో లేచి పాచిపనులు అవి చేసుకోవడం అలవాటు లేని వాళ్ళ కెంత కష్టం? ముఖ్యంగా జానకి బాధను చూడలేక నే పంపవలసివచ్చింది. మా అమ్మ యిష్టప్రకారం పోవలెనని నేనెంత ఓర్పు వహించినా నా ఓర్పునంతా హరించగల పరిస్థితులు మా అమ్మ కల్పిస్తుంటే నే నేమి చేయగలను? ఆడవాళ్ళది కష్టమని లోకమంటుంది కాని తల్లి, భార్య, రెండు విభిన్న వ్యక్తుల మధ్య మెలగవలసిన మగవాని కష్టంకంటె ఆడదాని కష్టం ఎక్కువ కాదు. అత్త కోడళ్లు ఏ యింట్లో అన్యోన్యంగా ఉంటారో, ఆ సంసారమే నిజంగా స్వర్గతుల్యం. కాని అటువంటి సంసారాలు ఉండటం ఎంత దుర్లభం? ఈ రోజుల్లో చదువుకున్న వరులు కూడా కట్నాలు తీసుకోడానికి తల్లిదండ్రులు తోడ్పడుతున్నారని లోకం వారిని నిందిస్తున్నది. కాని కట్నాల ఆశ గల తల్లిదండ్రులను కాదని నిలువబడగల శక్తి ఈ నిరుద్యోగపు యుగంలో ఎందఱు యువకులకున్నది? ఇది సంఘానికి పట్టిన దుర్గుణం. కళాశాల విద్యకు అధిక పెట్టుబడి పెట్టినందువల్ల కలిగిన అపకారం. డిగ్రీల వ్యామోహంవల్ల జనించిన వ్యాధి. అత్యాశాపరులైన తల్లిదండ్రులు ఆత్మగౌరవం కోల్పోయి తమ కొమారులను మార్కెట్టు వస్తువునుగా చేసి అమ్మజూపిన ఫలితం.

దీనికి విరుగుడేమిటో తెలియదు. ఈకట్నముల దురాచారమే అనేకవిధముల వికారాకారములు దాల్చి సుఖమయములైన సంసారములను దుఃఖభాజనం చేస్తున్నది.

మా అమ్మ నాదాకా రాకుండా కోడలిని తానే పంపించిఉంటే తనకెంత ఘనంగా ఉండేది! నాకెంత సుఖంగా ఉండేది! వాళ్లెంత సంతోషించేవాళ్ళు! తల్లిని కాదని పంపనూలేక మామగారిమాట త్రోసివేయనూలేక నేను తహతహలాడుతుంటే నా వ్యథ చూచి జానకి పాపం పోనీ వెళ్లనులెండన్నది. కాని నేనే సాహసించి పంపాను. మా అమ్మకు వల్లమాలిన కోపం వచ్చింది. నన్ను చెడబడా తిట్టింది. పోనీ అనుకున్నాను. అంతటితో ఊరుకోరాదూ. కాదంటే అక్కయ్యగారి యింటికివెళ్ళి రెండురోజులు ఉండి రారాదూ? అది కాదు యిదికాదు. నేను ఆఫీసుపనిమీద మద్రాసు వెళ్లగాచూచి పక్కయింటివాళ్లకు యింటి తాళపుచెవి యిచ్చి పూర్ణయాత్రా స్పెషల్ ఎక్కుతుందా! ఎంత అవమానము!

★

హకల్ బెరిఫిన్
వెల రూ. 2-0-0
ఆంధ్రగ్రంథమాల,
మద్రాసు-1.

